క్లుప్తంగా

అవకాశాలను అందిపుచ్చుకోవాలి



వర్క్‌షాప్‌నకు హాజరైన ప్రొఫెసర్లు

కదిరి అర్బన్: విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని వక్తలు సూచించారు. స్థానిక ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం 'కేంద్రక రసాయన శాస్త్రంలో నూతన పోకడలు, అణుశక్తి విభాగంలో ఉన్న అవకాశాలు' అన్న అంశంపై వర్క్ షాప్ జరిగింది. ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రీసెర్చ్(ఐజీసీఏఆర్) కల్పకం ప్రొఫెసర్లు సీవీఎస్ బ్రహ్మానందరావ్, రామనాథన్, డా.శ్రీరామూర్తి, డా.పిచ్చయ రిసోర్స్‌పర్సన్లుగా హాజరయ్యారు. ఈసందర్భంగా అనేక రసాయనాలను ఉపయోగించి వివిధ రసాయన చర్యలను ప్రత్యక్షంగా వివరించారు. విద్యార్థులకు అణుశక్తి విభాగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలను తెలియజేశారు. పట్టణంలోని బ్లూమూన్, స్పేస్, ఎస్ఎంజేల్ డిగ్రీ కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. స్మిత, కెమిస్ట్రీ లెక్చరర్ సుబ్బారెడ్డి, గురుప్రతాప్‌రెడ్డి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీగా గంగోజమ్మ



గాండ్లపెంట: మండల పరిషత్ అధ్యక్షురాలిగా కటారుపల్లి వైస్ ఎంపీపీ గంగోజమ్మ ఎంపీపీగా కొనసాగనున్నారు. ఈమేరకు జిల్లా పరిషత్ సీఈఓ నుంచి ఆదేశాలు అందినట్లు ఎంపీడీఓ రామానాయక్ సోమవారం తెలిపారు. గతంలో ఎంపీపీగా ఉన్న గొడ్డువెలగల ఎంపీటీసీ తాతం జగన్మోహన్ ఈ ఏడాది జూలై 8న ఎంపీపీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఎన్నికల సంఘం నుంచి ఆదేశాలు వచ్చేంత వరకు కటారుపల్లి వైస్ ఎంపీపీ(వైఎస్సార్‌సీపీ)గా ఉన్న గంగోజమ్మ ఎంపీపీగా కొనసాగుతారని ఆదేశాల్లో పేర్కొన్నట్లు చెప్పారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

ఓడీచెరువు: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ చిన్నప్పయ్య నాయక్ పేర్కొన్నారు. మండలంలో జరుగుతున్న ఫీవర్ సర్వేను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం దిగువపల్లి, కుసుమవారిపల్లిలో వైద్య శిబిరాలను పరిశీలించారు. డాక్టర్ భానుప్రకాష్, కమల్ రోహిత్ తదితరులు పాల్గొన్నారు .

మినీ వ్యాను బోల్తా.. పలువురికి గాయాలు

నల్లమాడ: ప్రైవేట్ మినీ వ్యాను బోల్తా పడిన ఘటనలో దాదాపు 15 మంది మహిళలు స్వల్ప గాయాలపాలయ్యారు. కదిరి ఏరియా ఆస్పత్రి ఔట్‌పోస్టు పోలీస్ సిబ్బంది సమాచారం మేరకు...కదిరి మున్సిపల్ పరిధిలోని కదిరి, నిజాంవలీ కాలనీ, రామిరెడ్డి కాలనీ తదితర ప్రాంతాలకు చెందిన మహిళలు రోజూ గోరంట్ల మండలం పాలసముద్రం వద్దనున్న గార్మెంట్స్ ఫ్యాక్టరీకి కంపెనీకి చెందిన ప్రైవేట్ వ్యానులో వెళ్లి వస్తుంటారు. సోమవారం పని నిమిత్తం ఫ్యాక్టరీకి వెళ్లిన మహిళలు తిరుగు ప్రయాణంలో రాత్రి పులగంపల్లి దాటిన తరువాత టైరు పంక్చర్ కావడంతో వ్యాను రోడ్డు పక్కకు దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అందులో ప్రయాణిస్తున్న మహిళలు, డ్రైవరు, సహాయకుడికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులు కదిరి ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. నల్లమాడ సీఐ వై. నరేంద్రరెడ్డి ఆస్పత్రికి చేరుకొని వివరాలు సేకరించారు.

పంటల పరిశీలన

నల్లమాడ: గోపేపల్లి వద్ద రైతులు సాగుచేసిన వేరుశనగ, వరి, కంది పంటలను సోమవారం కదిరి వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నర్సింహులు, శాస్త్రవేత్తలు కిరణ్‌కుమార్‌రెడ్డి, అనిత, ఏడీఏ సనావుల్లా పరిశీలించారు. వేరుశనగ పంటలో ఇనుప ధాతు లోపాన్ని గుర్తించారు. నివారణకు లీటరు నీటికి ఐదు గ్రాముల అన్నభేది, ఒక గ్రాము నిమ్మ ఉప్పు కలిపి పిచికారీ చేయాలని సూచించారు. వేరుశనగలో ఆకుమచ్చ తెగులు నివారణకు లీటరు నీటికి ఒక గ్రాము టోబికొనాజోల్ కలిపి పిచికారీ చేయాలన్నారు. పూత దశలో ఉన్న కంది పంటకు లీటరు నీటికి ఐదు మిల్లీలీటర్ల వేపనూనె కలిపి పిచికారీ చేస్తే మంచి దిగుబడి లభిస్తుందన్నారు. న్నారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు లీటరు నీటికి ఒక గ్రాము ఇమామెక్టిన్ బెంజోయేట్ కలిపి సుడిలో పడేలా పిచికారీ చేయాలని సూచించారు. ఏఓ సుమతి, రైతు పాల్గొన్నారు.

ఘనంగా సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ వార్షికోత్సవం



సంగీత కచేరీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ప్రశాంతి నిలయం: సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ 52వ వార్షికోత్సవ వేడుకలు సత్యసాయి సన్నిధిలో ఘనంగా జరిగాయి. సోమవారం సాయంత్రం సాయి సేవామృతం పేరుతో సత్యసాయి సేవాస్ఫూర్తిని కొనియాడుతూ సంగీత విభావరి నిర్వహించారు. పిదప భక్తులు సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.

జనం గుండెల్లో వైఎస్సార్ పదిలం

- పుట్టపర్తి, ధర్మవరం, కదిరి, రాప్తాడు నియోజకవర్గాల్లో వైఎస్సార్ వర్ధంతి
- ఘన నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు



కదిరిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటిస్తున్న మక్బూల్ అహ్మద్, నాయకులు



ధర్మవరంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు

ధర్మవరం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి భౌతికంగా లేకపోయినా జనం గుండెల్లో పదిలంగా ఉన్నారని వక్తలు పేర్కొన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా సోమవారం పీఆర్‌టీ సర్కిల్, కొత్తపేట, సాయినగర్, ఎల్‌సీకేపురం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, 108,104, జలయజ్ఞం, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర పథకాల ద్వారా ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి,బాలిరెడ్డి, మాసపల్లిసాయికుమార్, గోరకాటి పురుషోత్తంరెడ్డి ,కేతా లోకేష్, గజ్జల శివ, మేడాపురం వెంకటేశ్, కడప రంగస్వామి, సర్పంచ్ నాగానందరెడ్డి, వార్డు ఇన్‌చార్జ్‌లు బడన్నపల్లి కేశవరెడ్డి, బాలంగోపాల్, చెలిమి పెద్దన్న, కేశగాళ్లక్రిష్ణ, జింకా కంబగిరి, అజంతా కృష్ణ, దేవరకొండ రమేష్, బడన్నపల్లి నర్సింహులు, చిగిచెర్ల ప్రభాకర్‌రెడ్డి, గుండా ఈశ్వరయ్య, కోళ్లమొరం కేశవరెడ్డి, కొండ్రెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: స్థానిక కూడలి వద్ద వైఎస్సార్ వర్ధంతిని వైఎస్సార్‌సీపీ మాజీ మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, ఉపాధ్యక్షులు కోటి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఉమ్మడి ఏపీకి వైఎస్సార్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సింగిల్‌విండో డైరెక్టర్ ఈడిగ కాశప్ప, మాజీ ఎంపీటీసీ సభ్యులు మాతంగి రామాంజనేయులు, దాదా, షాషు, యోగానంద ఆచారి, వక్కల శంకరయ్య, సాంబ, కొంకా గాంధీ, నాగభూషణ, మండల నారాయణ, కుమ్మర శ్రీరాములు, బిల్లే పోతలయ్య, బండి నాగభూషణ, ఆదినారాయణ, కమతం శంకర్, బొంతల రాఘవ, దాసరి సూరీ, అనిల్, ఆటో పోతలయ్య, లింగమయ్య, గవ్వల రమేష్, నాగరాజు, వెంకటరాముడు, ఆదెప్ప, చంటి, గంగన్న, ముసలప్ప, చర్మాల సురేష్, నారాయణస్వామి, సోమశేఖర్, శ్రీనివాసులు, నారాయణరెడ్డి, కోటి నాగన్న, రాము, తదితరులు పాల్గొన్నారు.

తాడిమర్రి: వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, ఉప సర్పంచ్ తాడిమర్రి రమణారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ అల్లే సాయినాథ్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు బాబా ఫక్రొద్దీన్, నాయకులు తాడిమర్రి శ్రీధర్‌రెడ్డి, కే.విశ్వనాథ్, రామచంద్ర, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్: వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు సోమవారం వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మక్బూల్ అహ్మద్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన వైఎస్సార్ ఉమ్మడి ఏపీ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి, యువనేత ప్రణీత్‌రెడ్డి, వైస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

తలుపుల: వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా స్థానిక మూడు రోడ్ల కూడలి వద్దనున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించాయి. వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర బాస్కర్‌రెడ్డి, కన్వీనర్ పయాజ్ అహమ్మద్, ఎంపీపీ రఫినాయక్, సేవాదళ్ జోన్ ఇన్‌చార్జి డీకే బాబు, మాజీ సర్పంచ్‌లు సూర్యనారాయణరెడ్డి, చెన్నారెడ్డి, మండల అగ్రి బోర్డు చైర్మన్ చెన్నక్రిష్ణారెడ్డి, యూత్ కన్వీనర్ ఉత్తారెడ్డి, సర్పంచ్‌లు కొండారెడ్డి, షేక్షావలి, పెద్దినాయుడు, మనోహర్‌నాయుడు, మాజీ ఎంపీటీసీ మల్లినాయుడు, సీనియర్ నాయకులు చిన్నపురెడ్డి, జయరామ్, మర్రిరామయ్య, రోశిరెడ్డి,మదురెడ్డి, సూరిరెడ్డి, హిదయతుల్లా, మౌలా, ఉసేన్‌మియా, యరమరెడ్డి, సథారెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్: వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు పెడపల్లిలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ ఏవిరమణారెడ్డి, సర్పంచ్ మంగ్లీబాయి, వైస్ సర్పంచ్ శ్రీనివాసులు,మురళీధర్‌రెడ్డి, గ్రామ కమిటీ మెంబర్ నాగభూషణ, మోహన్‌నాయక్, లెక్కల జనార్దన్, గోపి, నాగేశ్వరరెడ్డి, షాకీర్ , నరసింహప్ప తదితరులు ఉన్నారు.

పుట్టపర్తి: బుక్కపట్నం మండల వ్యాప్తంగా సోమవారం వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. బుక్కపట్నం తేరు కూడలి ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పార్టీ సీనియర్ నాయకుడు దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి,రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కేశప్ప, సర్పంచ్ నాగలక్ష్మమ్మ, జిల్లా వ్యవసాయ సంఘం సలహా మండలి మాజీ అధ్యక్షుడు ఆవుటాల రమణారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు రామలింగారెడ్డి, మైనార్టీ కన్వీనర్ కదీర్, గళికవారిపల్లి సర్పంచ్ గోవిందరెడ్డి, విజయారెడ్డి, గ్రామ కన్వీనర్ తల్లం మల్లికార్జున, బట్టల కేశప్ప, మండల బూత్ లెవల్ మేనేజర్ పతంజలి, అమర్‌నాథరెడ్డి, రామకృష్ణారెడ్డి, దామోదర్‌రెడ్డి, మహిళ మండల కన్వీనర్ అరుణబాయి, తిరుపాలమ్మ, నాగభూషణ, మాజీ డీలర్లు శీనా, శంకర్, నాయకులు నాగేంద్ర, రఘు, శంకర్‌రెడ్డి, బొటికిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎల్ఐసీ చంద్ర పాల్గొన్నారు. ఇదిలా ఉండగా వైఎస్సార్‌సీపీ నేత తలమర్ల సంజీవరెడ్డి సత్యసాయి సూపర్ ఆస్పత్రి వద్ద పండ్లు పంపిణీ చేశారు.

నల్లమాడ: వైఎస్సార్ 15వ వర్ధంతిని సోమవారం నల్లమాడలోని వైఎస్సార్ కూడలి వద్ద నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సోదరుడు, వైఎస్సార్ సీపీ నేత దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ తన హయాంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. తండ్రి బాటలోనే ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందించారన్నారు. ఎంపీపీ డుంగావత్ సునీతాబాయి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కే. సూర్యనారాయణ, టీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పొరకల రమణ, మోదీనమ్మ, మాజీ కన్వీనర్ పొరకల రామాంజనేయులు, ఎంపీటీసీ శివారెడ్డి, సర్పంచ్‌లు కుళ్లాయప్ప, ప్రసాద్, బొజ్జేనాయక్, లింగమూర్తి, నాగరాజునాయుడు, నరసింహమూర్తి, ఉప సర్పంచ్ గంగిరెడ్డి, నాయకులు దుద్దుకుంట వెంకటరెడ్డి, కుళ్లాయినాయక్, అరవిందరెడ్డి, చంద్రశేఖర్, సాంబశివారెడ్డి, పట్టణ కన్వీనర్ గోవిందరెడ్డి, యర్ర సూరి, బాబావలీ పాల్గొన్నారు.

అమడగూరు: వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా సోమవారం వైస్సార్‌సీపీ నేతలు స్థానిక బస్టాండులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లను పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ భర్త శివశంకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జయప్ప, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఓడీచెరువు: వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం స్థానిక వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ దామోదర్ రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, షామీర్ భాషా, టౌన్ కన్వీనర్ క్రిష్ణారెడ్డి, లక్ష్మిరెడ్డి, వెంకటరంగారెడ్డి, హరినాథరెడ్డి, అశ్వర్థరెడ్డి, రంగారెడ్డి, మధుసూదన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి టౌన్: కొత్తచెరువులోని వైఎస్సార్ విగ్రహం వద్ద సోమవారం వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం చేపట్టారు. వైఎస్సార్ సీపీ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ గంగాదేవి, నాయకులు దాల్‌మిల్ సూరి, సర్పంచ్ రాధ, మల్లెల నాగరాజు, మటన్ శంకర్, ఆవుటాల రమణారెడ్డి, అంగడి సత్తి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, పెయింటర్ గిరిబాబు, రఫీ, పూజారి పెద్దన్న, వడ్డె ప్రసాద్, భాస్కర్, వాల్మీకి శంకర్, నరసింహారెడ్డి, రఘునాథరెడ్డి బేల్దారి ఎల్లప్ప, బుల్లెట్ మధు, ఆవుల యుగంధర్, ఆవుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు: మండల కేంద్రంలో వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మహిళా కన్వీనర్ విజయలక్ష్మీ, సర్పంచులు సురేష్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ హిమధర్‌రెడ్డి, నాయకులు బైక్ భాస్కర్‌రెడ్డి, దేశాయి సంజీవరెడ్డి, భక్తవత్సలరెడ్డి, గణేష్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, రామ్‌దేశాయ్, నాగభూషణరెడ్డి, రామకృష్ణ, జనార్ధన్‌రెడ్డి, తబ్రేజ్, బీఎస్ కలాం, హేమశేఖర్‌రెడ్డి, సమరసింహారెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, దొరస్వామి, నరేంద్ర, శ్రీనివాసులు, నరసింహారెడ్డి, లక్ష్మీరెడ్డి, చాంద్‌బాషా, రఫీ, సూరి, ఆదినారాయణరెడ్డి, రామమోహన్, విశ్వనాథ్‌రెడ్డి, ప్రకాష్, నిజాం, ఆనంద్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఆది, శంకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సేవలు మరువలేనివి

కనగానపల్లి: పేద ప్రజల సంక్షేమం కోసం దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని చేసిన సేవలు మరువలేనివని కనగానపల్లి జెడ్పీటీసీ సభ్యుడు మారుతిప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని కనగానపల్లి, మామిళ్లపల్లి, తగరకుంట, మద్దెలచెరువు, భానుకోట, బద్దలాపురం, యలకుంట్ల గ్రామాల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కనగానపల్లిలో ప్రజా ప్రతినిధులు, స్థానిక పార్టీ నాయకులు వృద్ధులు, దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేత నాగముని, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు అంకె లక్ష్మన్న, డైరెక్టర్ ప్రభాకర్, యూత్ కన్వీనర్ అంకె అశోక్, ఎంపీటీసీ సభ్యుడు కృష్ణారెడ్డి, నాయకులు వలగొండ భాస్కర్, పెద్దిరెడ్డి, అనిల్, అమరనాథరెడ్డి, పోతలయ్య, మామిళ్లపల్లి రామలింగారెడ్డి, సర్పంచ్ ఓబిరెడ్డి, భాస్కరరెడ్డి, ముక్తాపురం రమణారెడ్డి, నాగిరెడ్డి, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో బ్రెడ్లు, పండ్ల పంపిణీ

చెన్నేకొత్తపల్లి: దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని సోమవారం జెడ్పీటీసీ సభ్యుడు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి భారీగా తరలివచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు స్థానిక న్యామద్దెల సర్కిల్‌లో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహం వద్దకు చేరుకొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అంజలితో పాటు పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు ఘననివాళి

రామగిరి: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని సోమవారం మండల వ్యాప్తంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు మహానేత విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కర్రెన్న, పార్టీ నాయకులు మీనుగ నాగరాజు, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్పీకుంట: మండల కేంద్రంలోని వైఎస్సార్ కూడలి వద్ద సోమవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి, మండల కన్వీనర్, ఎంపీటీసీ కొత్తరంగారెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు తిమ్మారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, ఉపసర్పంచ్ భాస్కర్‌రెడ్డి, మాజీ జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, వాటర్‌షెడ్ చైర్మెన్‌లు బయారెడ్డి, ఓబుళరెడ్డి, గ్రామకన్వీనర్లు అస్లాం, ఈశ్వర్‌రెడ్డి, సామిరెడ్డి మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ జయరామిరెడ్డి, మాజీ ఎంపీపీ సోమిరెడ్డి, నాయకులు పుల్లారెడ్డి, రంగారెడ్డి, రఫీ, మాధవరెడ్డి, రామచంద్ర, శ్రీరాములు, అల్లాబక్షు, మల్లికార్జునరెడ్డి, బావాజి, బుల్లెట్ బాబా, రామాంజులురెడ్డి పాల్గొన్నారు.

ముదిగుబ్బ: ముదిగుబ్బ, మలకవేమల క్రాస్, దొరిగిల్లు, ఈదులపల్లి, గరుగుతండాల్లో వైఎస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు ఇందుకూరు నారాయణరెడ్డి, మండల కన్వీనర్ సీవీ నారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

నల్లచెరువు: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద సోమవారం వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. బీసీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ దశరథ నాయుడు, సర్పంచ్ పంచరత్నమ్మ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి

గాండ్లపెంట: స్థానిక వైఎస్సార్ కూడలిలో ఉన్న వైఎస్సార్ విగ్రహం సోమవారం వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మక్బూల్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, కదిరి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త ఇస్మాయిల్ తదితరులు వైఎస్సార్, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ ఉమ్మడి రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్‌లు రహంతుల్లా, నాగభూషణంరెడ్డి, కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, జెడ్పీ ఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, మాజీ జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, వైస్ ఎంపీపీ గంగోజమ్మ, సొసైటీ అధ్యక్షుడు ఎస్పీ హైదర్‌వలీ, బీసీ కన్వీనర్ లక్ష్మీనరసింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ముదిగుబ్బలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహిస్తున్న నాయకులు



రామగిరిలో వైఎస్సార్ విగ్రహం వద్ద జోహార్లు అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కనగానపల్లిలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



తనకల్లులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



కొత్తచెరువులో వైఎస్సార్ విగ్రహం ముందు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల నివాళి



ఓడీచెరువులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



చెన్నేకొత్తపల్లిలో వైఎస్సార్ వర్ధంతికి హాజరైన వైఎస్సార్‌సీపీ శ్రేణులు



నల్లమాడలో వైఎస్సార్ విగ్రహం వద్ద జోహార్లు అర్పిస్తున్న దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి,నాయకులు



అమడగూరు బస్టాండులో వైఎస్సార్ వర్ధంతి నిర్వహిస్తున్న దృశ్యం



బత్తలపల్లి కూడలిలో వైఎస్సార్ చిత్రపటం వద్ద వైఎస్సార్‌సీపీ నేతల నివాళి



తాడిమర్రిలో జోహార్ వైఎస్సార్ అంటూ నినదిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

వైఎస్సార్‌కు ఘన నివాళి

పుట్టపర్తి టౌన్: పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో బ్రాహ్మణపల్లిలో వైఎస్సార్ విగ్రహం ఎదుట వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి డీఎస్ కేశవరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, మండల కన్వీనర్ నరసారెడ్డి, ఎంపీపీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ హనుమంతరెడ్డి, కౌన్సిలర్లు చెరువు బాస్కర్‌రెడ్డి, పవన్‌కుమార్, నాయకులు మాధవరెడ్డి, నారాయణరెడ్డి, సాయిలీల, కవిత గోపాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి మలిరెడ్డి పాల్గొన్నారు. వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



తలుపులలో వైఎస్సార్‌కు జోహార్లు అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



పుట్టపర్తి మండలం పెడపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



బుక్కపట్నంలో వైఎస్సార్ విగ్రహం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న నాయకులు, కార్యకర్తలు



బ్రాహ్మణపల్లిలో నివాళులర్పిస్తున్న పార్టీ నేత కేశవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఓబులపతి

'సత్యసాయి' కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కొత్తచెరువులో కార్మికులకు మద్దతు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పుట్టపర్తి టౌన్: సత్యసాయి తాగునీటి పథకం కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు డిమాండ్ చేశారు. కొత్తచెరువు పంప్‌హౌస్ వద్ద 12 రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులకు వైఎస్సార్‌సీపీ నాయకులు మద్దతు ప్రకటించారు. కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జెడ్పీటీసీ గంగాదేవి, దాల్‌మిల్ సూరి, సర్పంచ్ రాధ, మల్లెల నాగరాజు, మటన్ శంకర్, ఆవుటాల రమణారెడ్డి, అంగడి సత్తి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, పెయింటర్ గిరిబాబు, రఫీ, పూజారి పెద్దన్న, వడ్డె ప్రసాద్, భాస్కర్, వాల్మీకి శంకర్, నరశింహారెడ్డి, రఘునాథరెడ్డి బేల్దారి ఎల్లప్ప, బెల్లెట్ మధు.ఆవుల యుగంధర్, ఆవుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: డిమాండ్ల సాధన కోసం 12 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి పట్టదా అని సత్యసాయి తాగునీటి పథకం కార్మికులు మండిపడ్డారు. సోమవారం ఖాళీ కంచాలతో నిరసన తెలియజేశారు. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణం స్పందించి వేతన బకాయిలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లా ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి జగన్, కార్మికులు మారుతి, బాషా, షేక్ మహబూబ్‌బాషా, అనంతయ్య, మురుగేష్, రామ్మోహన, జయరాము, సద్గురు, నరసింహులు, కేశవ, సిద్దయ్య పాల్గొన్నారు.

తాడిమర్రి: కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని సత్యసాయి తాగునీటి తాగునీటి పథకం కార్మికులు విమర్శించారు. స్థానిక మద్దులచెర్వు తాగునీటి సంపు వద్ద సోమ వారం 12 వరోజూ సమ్మె కొనసాగించారు. కార్మిక సంఘం నాయకులు ఎం.సతీష్, కే.పెద్దఓబిలేసు, కే.చిన్నఓబిలేసు, నాగార్జున, పీ.తిరుపాల్ పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోండి

ధర్మవరం అర్బన్: గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆర్డీఓ వెంకట శివరామిరెడ్డి, డీఎస్పీ శ్రీనివాసులు నిర్వాహకులకు సూచించారు. పట్టణంలోని షిర్డీసాయిబాబా కల్యాణ మండపంలో సోమవారం వినాయక ఉత్సవ కమిటీల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఉత్సవాల నిర్వహణ, నిమజ్జనం తదితర అంశాలపై సూచనలు చేశారు. గణేష్ మండపాల వద్ద విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. రాత్రిళ్లు గణేష్ మండపం వద్ద ముగ్గురు వలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని, టపాసులు, అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే వస్తువులను ఉంచరాదన్నారు. తహసీల్దార్ నటరాజ్, ఫైర్ అధికారి రాజు, సీఐలు నాగేంద్రప్రసాద్, రెడ్డప్ప, రూరల్ ఎస్ఐ నరేంద్ర, ట్రాన్స్‌కో అధికారులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: మండలంలోని గణేష్ ఉత్సవాల నిర్వహకులతో ఎస్ఐ శ్రీనివాసులు సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఉత్సవాల నిర్వహణ, నిమజ్జనం తదితర అంశాలపై వారికి సూచనలు చేశారు. ఏఎస్ఐ సోమశేఖర్‌మూర్తి, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

కదిరి అర్బన్: సున్నపుగుట్టతండాలో సోమవారం విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. రూరల్ అప్‌గ్రేడ్ సీఐ మోహన్ తెలిపిన మేరకు. గ్రామానికి చెందిన నాగరాజు(38) పక్కాగృహాన్ని నిర్మిస్తున్నాడు. ఇందులో భాగంగా ఇనుప కడ్డీలు మిద్దె మీదకు తీసుకెళ్తుండగా 11 కేవీ విద్యుత్ తీగలకు తాకాయి. ఘటనలో తీవ్రంగా గాయపడన అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నాడు.

బీసీ హాస్టల్ తనిఖీ

ముదిగుబ్బ: స్థానిక బీసీ హాస్టల్‌ను సోమవారం ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెనూ ప్రకారం భోజనం అందుతోందా లేదా అని విద్యార్థులతో ఆరా తీశారు. హాస్టల్‌లో నీటి సమస్య ఉన్నట్లు తెలుసుకున్న ఆయన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎంపీటీసీ మంజునాథ్ ఉన్నారు.

హుండీ కానుకల లెక్కింపు

నల్లచెరువు: పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం హుండీకానుకలు లెక్కించారు. జూలై 1 నుంచి సెప్టెంబరు 2 వరకూ రూ.6.51 లక్షల వచ్చినట్లు ఆలయ ఈఓ రవీంద్రరాజు తెలిపారు.